## శ్వేతార్క గణపతి – కుడివైపు, ఎడమవైపు

కుడివైపు తొండముతో వినాయకుడిని ఎక్కువగా దేవాలయాలలో ఉంచుతారు. కుడివైపు తొండము గల వినాయకుడిని ఆగమము ప్రకారము మాత్రమే పూజించాలి. ఈ పూజా విధానములో పొరపాట్లు జరగకూడదని దేవాలయాలలో అయిన విధివిధానముగా పూజాధికాలు జరుగుతాయని ఎక్కువగా దేవాలయాలకు మాత్రమే పరిమితమని పెద్దల సూచన. ఈ వినాయకుని సిద్ధి వినాయకుడు అని కూడా అంటారు. సమంత్రకముగా పూజిస్తే ఈ వినాయక స్వరూపము ఇచ్చే ఫలితాలు చాలా త్వరితగతిగా ఉంటాయి.

ఎడమవైపు తొండముతో వినాయకుడిని ఎక్కువగా గృహములలో పూజింపదగినదిగా చెప్తారు. ఈ స్వరూపము గల స్వామివారు చంద్రునికి సంబంధించిన స్వరూపముగా చెప్తారు. ఈ స్వరూపమును పూజించిన మనఃశాంతి, శక్తి, పోషణకు సంబంధించిన సమస్యలు తరుముకు పోతాయని పెద్దల విశ్వాసము. అష్టమూలికా తైలంతో, తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయడం చాలా మంచిది.

## ఐశ్వర్యనాగిని

ధనాకర్షణకు, ధనప్రాప్తికి దీనిని ఉపయోగిస్తారు. ఇది చాలా పురాతనమైనది. స్థిరచరాస్తుల అభివృద్ధికి, ధనప్రాప్తికి ఇది అత్యంత విశిష్టమైనది. దీనిని నీళ్ళలో కలిపి వాడుకోవాలి. ఈ ఐశ్వర్యనాగిని దేవతా వృక్షముల నుండి, సర్వదేవతా వృక్షాల నుండి తయారుచేయబడినది. 3 చెంచాల పొడిని రాత్రిపూట లీటర్ నీళ్ళలో కలపాలి. దానిపై మూత ఉంచాలి. ఉదయాన్నే ఆ నీళ్ళను తులసికోటలోగాని, చెట్లకు గాని, ఎవరు నడవని ప్రదేశంలో పోయాలి. ప్రతిరోజూ ఇదేవిధంగా చేయాలి. స్త్రీలు, పురుషులు, పిల్లలు ఎవరైనా ఉపయోగించవచ్చు. ఐశ్వర్యనాగిని పొడిని నీళ్ళలో వేసి గడపల దగ్గర, అన్ని దర్వాజల దగ్గర ప్రతి గదిలో ఏ మూలనైనా ప్రతిరోజూ చల్లాలి. చేతి రుమాలులో ఈ పొడిని వేసి, పర్సులో ఉంచాలి. చిన్నపొట్లం కట్టి జేబులో ఉంచుకోవాలి. రెండు రోజులకొకసారి ఐశ్వర్యనాగిని పొడిని మార్చాలి. ప్రతిర రోజూ స్నానం చేసేటప్పుడు బొక్కెనలో రెండు చెంచాలు ఐశ్వర్యనాగిని పొడిని వేసి స్నానం చేయాలి. ఇది చాలా ముఖ్యమైనది. (తలస్నానం చేయకూడదు). ఈ విధంగా చేయడం వల్ల ఐశ్వర్యనాగిని లక్ష్మీకటాక్షాన్ని ఇస్తుంది.

**రుద్రజడ** జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది.

YouTube
For Weekly and Daily Rasiphalalu Please
SUBSCRIBE to CHANNEL
https://www.youtube.com/muluguastro

## నవనాయక ఫలితాలు - 2022 - 23

**రాజు - శని :** రాజ్యాధిపత్యం శనికి వచ్చిన కారణం చేత ప్రజాస్వామ్యం మంచిగా వర్ధిల్లుతుంది. పేదలకు ప్రభుత్వపరంగా కొద్దిపాటి ప్రయోజనాలు దక్కుతాయి. ప్రకృతి బీభత్సాలు అధికంగా ఉంటాయి. జలబీభత్సం ఎన్నడూలేని విధంగా ఇబ్బంది పెడుతుంది. అమెరికా ఖండానికి కూడా ఇదే పరిస్థితి గోచరిస్తుంది. ముఖ్యమైన నాయకుల నిర్యాణం వల్ల దేశంలో విషాద దినాలు చోటుచేసుకుంటాయి. ఉగ్రవాద చర్యల వల్ల ధననష్టం, ప్రాణనష్టం సంభవిస్తుంది. న్యాయంగా, ధర్మంగా నడుచుకునే వాళ్ళకి శని భగవానుని అనుగ్రహం లభిస్తుంది. చేసిన పాపాలకు ఎప్పుడో నరకంలో శిక్షలు అనుభవించడం జరుగుతుందని మన శాస్త్రాలు చెబుతున్నాయి. దీనికి విరుద్ధంగా ఈ లోకంలో చేసిన పాపాలకు, ఈ జన్మలో చేసిన పాపాలకు ఇక్కడే శిక్ష పడుతుంది. కులమత విద్వేషాలు మరింతగా పెచ్చరిల్లిపోతాయి. దేశ ఆర్థికపరిస్థితి దివాళా తీస్తుంది. ప్రజా ఉద్యమాలు ఎక్కువవుతాయి. ప్రజలలో అభద్రతా భావం చోటుచేసుకుంటుంది. దేశపరిస్థితి పట్ల మేధావులు ఆందోళన చెందుతారు. ఏ దేశం ఎటు పయనిస్తుందో చెప్పలేని పరిస్థితి. గాలివానలో పడవ ప్రయాణం వంటిది. కొన్ని రాజ్యాంగ వ్యవస్థలలో అవినీతి, కులతత్వం, మతతత్వం చోటుచేసుకుంటాయి. వ్యవసాయానికి తగినటువంటి ఫలితం రావాలని, రైతులు కష్టానికి తగినటువంటి సొమ్ము రావాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించదగినటువంటి అంశం.

**మంత్రి - గురువు :** మంత్రిత్వం గురువుకి రావడం వల్ల మన దేశానికి మంచి ప్రతిష్ఠ లభిస్తుంది. దేశాన్ని గాడిలో పెట్టడానికి చేసే ప్రయత్నాలకు కొద్దిపాటి ప్రయోజనాలు దక్కుతాయి. విద్యాసంబంధమైన విషయాలలో నూతన విధానాలు చోటుచేసుకుంటాయి. విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులు అయోమయంగా ఉంటాయి. దేనిమీద స్పష్టత ఉండదు. విద్యారంగంలో కీచకుల పాత్ర తీవ్ర ఆక్షేపణీయంగా ఉంటుంది. సమాజానికి ఉద్ధరించడానికి జన్మించిన వారుగా గొప్ప స్థాయిలో ఉన్నటువంటి పెద్దలు పదిమందికి న్యాయన్యాయాలు చెప్పే పెద్దలు, పురాణ ఇతిహాసాలు బోధించి, హిందూధర్మాన్ని ఉద్ధరిస్తారని భావించిన వారు చేసే పనులు మనోవేదనకు కారణమవుతాయి. ఎన్ని చట్టాలు వచ్చినా స్త్రీలకు రక్షణ లేదని స్పష్టంగా తెలిసిపోతుంది. బంగారం విలువ బాగా పెరుగుతుంది. విద్యార్థినీవిద్యార్థులు విద్యారంగంలో గొప్పగా రాణించి ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తారు. పూర్వకాలంనాటి ఆచారాలు, అలవాట్లు, సంస్కృతి, జీవనం, ఆహారం, విద్యా, వైద్యం ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో, పెళ్ళిళ్ళకు సంబంధించిన విషయాల్లో చెప్పుకోదగినటువంటి మంచి మార్పులు చోటుచేసుకుంటాయి. ఎన్నోరకాల మంచి ఆలోచనలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడానికి అవసరమైన ధనం లేకపోవటం ఇబ్బందికరంగా మారుతుంది. వైద్య, విద్యా వ్యాపారాలు పరమనికృష్టంగా తయారవుతాయి, దోచుకున్నవాళ్ళకి దోచుకున్నంత. అడిగేవాడూ లేడు, చెప్పేవాడూ లేడు. స్వాతంత్ర్య సమర కలలు అడియాశలు అవుతాయి. కళ్ళముందు అన్యాయాలు జరుగుతుంటే, బలవంతుడు బలహీనుడిని దోచుకుంటుంటే ప్రతిస్పందించాల్సిన అధికారులు బెల్లంకొట్టిన

రాయిలాగా ఉండిపోతారు. కళ్ళు ఉండి కూడా చూడలేనటువంటి వింత కబోధులు. ఉత్తరభారతదేశంలో భూకంపం.

**సైన్యాధిపతి - బుధుడు :** రక్షణ బడ్జెట్ అధికమవుతుంది. సైనికుల త్యాగాలు తప్పవు. వ్యూహాత్మకమైన విషయాలు మంచి ఫలితాలను ఇస్తాయి. సైన్యాధికారులు గొప్ప మేధస్సుతో భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడే ప్రయత్నంలో విజయం సాధిస్తారు. పరిస్థితులు ఎంతగా ఇబ్బంది పెట్టినా, యుద్ధానికి మనవాళ్ళు కాలుదువ్వరు. అదికూడా కుదరని పరిస్థితి వస్తే సముద్రంలోనూ, ఆకాశంలోనూ యుద్ధాలు జరుగుతాయి కానీ సైనికులతో హోరాహోరి పోరాటం చెప్పుకోదగిన స్థాయిలో ఉండదు. ఆకాశ ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. వ్యూహాత్మకంగా గొప్ప ఆలోచనతో సైన్యాన్ని పరిరక్షించుకోగలుగుతారు. ఎందుకంటే ఈ సేనాధిపత్యం బుధుడికి వచ్చింది. ఈ బుధుడిని మెర్క్యూరి అని కూడా అంటారు. అద్భుతమైనటువంటి మేధస్సుకి బుధుడే కారకుడు. మేధావుల మీదనే దేశరక్షణ ఆధారపడి ఉంటుంది. మద్యం, డ్రగ్స్ మానవ జీవితంలో ఒకభాగం అవుతాయి. యువతను నిర్వీర్యం చేస్తాయి.

**సస్యాధిపతి - శని :** సస్యాధిపత్యం శనికి రావడం వల్ల వ్యవసాయానికి ప్రభుత్వపరంగా అండదండలు లభిస్తాయి. పురుగుమందుల వినియోగం అధికమవుతుంది. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు రైతులను ఇబ్బంది పెడతాయి. వ్యవసాయదారులకు శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు సేంద్రీయ వ్యవసాయం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. రైతుకూలీల పరిస్థితి బాగుంటుంది. కొన్ని సందర్భాలలో వ్యవసాయపరంగా చేసిన అప్పులు తీవ్రవిషాదానికి దారితీస్తాయి. రైతుకూలీల భత్యం (ధనం) ఎక్కువవుతుంది. రవాణా చార్జీలు బాగా పెరుగుతాయి. ఇందువల్ల వ్యవసాయ సంబంధమైనటువంటి ఖర్చులు అధికమవుతాయి. వరిపంటకు గడ్డుకాలం, పొగాకు పంట మరింతగా క్షీణిస్తుంది. పొగాకు పండించే రైతులకు కాలం అనుకూలంగా లేదు, పూర్తిగా గడ్డుస్థితి. పత్తి, మిర్చి పంటల వల్ల రైతులకు మేలు జరుగుతుంది.

**ధాన్యాధిపతి - శుక్రుడు :** ధాన్యాధిపత్యం శుక్రుడికి వచ్చిన కారణం చేత ధాన్యపు నిలువలు చాలా ఎక్కువగా ఉంటాయి. ధాన్యం మంచి ధర కలిగి ఉంటుంది. మినుములు, కందిపప్పు, పెసరపప్పు మొదలగునవి. నూనెల ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండవు. ఔషధ సంబంధమైన వ్యవసాయ పంటలు లాభిస్తాయి. పసుపు, తోకమిరియాలు, విషాముష్టి గింజలు, రత్నపురుషాకు, అరటిపండ్లు, కొబ్బరికాయలు పూజా సంబంధమైన సమస్త ద్రవ్యాలు అధిక ధర కలిగి ఉంటాయి. గంజాయి మొక్కలు వృద్ధి చెందుతాయి. మత్తునిచ్చే ఇతరత్రా పంటలు, నల్ల బెల్లం, మామూలుగా ఉపయోగించే బెల్లం ఇవి అధిక ధర కలిగి ఉంటాయి. అదేవిధంగా శృంగార ఉత్ప్రేరక పంటలు, దానికి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు కనకవర్షం కురిపిస్తాయి. ఆయుర్వేదం ఎంత మంచిదో, ఎంత ఖరీదైనదో, దాని ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఏమిటో తెలిసివస్తుంది. హెర్బల్స్, ఆయుర్వేద మందులు, వీటిల్లో కూడా పూర్తిస్థాయిలో కల్తీలు చోటుచేసుకుంటాయి. జుట్టు ఊడిపోయేటువంటి షాంపూలు కూడా నడిబజారులో హెర్బల్స్ అని అమ్ముతారు, అధికారులు పట్టించుకోరు. బోడిగుండుకు, బట్టతలకు, నకిలీ హెర్బల్స్, కొన్నిరకాల తలకు రాసే నూనెలు కారణమవుతాయి. పత్తికి రెక్కలొస్తాయి. ఆవునెయ్యి విశేషమైన ధర కలిగి ఉంటుంది.

**అర్ఘ్యాధిపతి - బుధుడు :** అర్ఘ్యాధిపత్యం బుధుడికి రావడం వల్ల అకాలవర్షాలు, తుఫానులు, భూచలనం మొదలగునవి సంభవిస్తాయి. ఉపయోగపడే వానలు తక్కువ, నష్టం చేసే వానలు ఎక్కువ. తెలుగు రాష్ట్రాలు ఆర్థికపరిస్థితిని మెరుగుపరిచేందుకు విశేషమైన కృషి జరుగుతుంది. రుచికరమైన పదార్థాల వెనుక నూటికి 90% అనారోగ్యం దాగి వుంది. 98% హోటళ్ళు కల్తీ ఆహార విక్రేతలే. ప్రతి అంశంలోనూ అడుగడుగునా కల్తీలు, డూప్లికేట్లు చోటుచేసుకుంటాయి. అక్రమ వ్యాపారులు మహత్తరమైనటువంటి తెలివితేటలు చూపిస్తారు. వాళ్ళను పట్టుకోవడం ఎవరితరం కాదు. పట్టుకోగల సామర్థ్యం ఉన్నవారు దేనికో కట్టుబడిపోతారు. ఆన్‌లైన్ మోసగాళ్ళు, వాళ్ళుచేసే పనులు, వాళ్ళ తెలివితేటలు ప్రపంచాన్ని ఆశ్చర్యగొలిపేవిగా ఉంటాయి. ఒకవేళ వీళ్ళకు కూడా ఒలంపిక్స్‌లో చోటు ఇచ్చి ప్రతిభాపాటవాలకు తగినటువంటి మెడల్స్ ఇచ్చినట్లయితే అన్నిరకాల గోల్డ్‌మెడల్స్ వీళ్ళకే వస్తాయి. వీళ్ళదెబ్బకి ఐ.టి. రంగం కుదేలవుతుంది. క్రీడా, సాంస్కృతిక కార్యకలాపాలలో అవినీతి, ఆశ్రితపక్షపాతం ప్రధానాంశాలు అవుతాయి. అర్హులైనవారికి, ప్రతిభాపాటవాలు కలిగిన వారికి ఏ రకమైనటువంటి ప్రయోజనాలు కలగవు. పాలు, నెయ్యి, వెన్న, మిల్క్ ప్రొడక్ట్స్, షుగర్ ప్రొడక్ట్స్ అత్యధిక ధరలు కలిగి ఉంటాయి. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు ఒకపూట తిని బతుకుతున్న వాళ్ళమీద జి.ఎస్.టి. అనే తాటికాయ పడుతుంది. కరెంట్, నీళ్ళు, ఆస్తిపన్ను, మెయింటేనెన్స్, కేబుల్ కనెక్షన్స్, సినిమా టికెట్ల ధరలు, కూల్‌డ్రింక్‌ల ధరలు ఇవన్నీ మోయలేని భారంగా తయారవుతాయి. డబ్బులేనివాడు బ్రతకాల్సిన అవసరం లేదు, వెనువెంటనే చనిపోవచ్చు ఏమీ ఇబ్బంది లేదు, బాధలేదు అని 98% కార్పోరేట్ హాస్పిటల్స్ సందేశం ఇస్తాయి. కార్పోరేట్ హాస్పటల్స్ దోపిడిపర్వంలో నిజాయితీగా పనిచేసే హాస్పటల్స్‌కు కూడా చెడ్డపేరు వస్తుంది. కరోనా వెయ్యిమందిని చంపితే, హాస్పటల్ బిల్స్ రెండు వేలమందిని చంపాయి. 'వైద్యో నారాయణో హరి' అన్నారు, 'అప్పిచ్చువాడు వైద్యుడు అన్నారు' వాస్తవ పరిస్థితి ఏమిటంటే ఫీజు తర్వాత ఇస్తామని పేషంట్లు చెబితే, చెప్పుతీయువాడు వైద్యుడని తేలిపోయింది (90%).

**మేఘాధిపతి - బుధుడు :** నైరుతి ఋతుపవనాలు కాస్త అటుఇటుగా సరైన సమయానికే వస్తాయి. పిడుగుపాట్ల వల్ల మృతుల సంఖ్య ఎక్కువవుతుంది. ప్రతిష్ఠాత్మక కట్టడాలు పిడుగుపాట్ల వల్ల దెబ్బతింటాయి. కొన్ని ప్రాంతాలలో వర్షాభావ పరిస్థితులు కలిగి, వాన కురవక మేఘాలు సందేశరహితమవుతాయి. ప్రత్యామ్నాయ పంటల కోసం కొంతమంది రైతులు ఆలోచన చేస్తారు. ప్రభుత్వపరంగా రైతులకు సహాయసహకారాలు అందుతాయి. ప్రతివిషయంలోనూ మినహాయింపులు ఇవ్వబడతాయి. అయినప్పటికీ వాటివల్ల ప్రయోజనాలు చాలా స్వల్పంగా ఉంటాయి. సిమెంటు, ఇసుక, నీళ్ళు, పాలు, ఇనుము, ఇతర లోహాలు, రవాణా చార్జీలు, విమాన చార్జీలు, గృహనిర్మాణ సామాగ్రి ఇవన్నీ అధిక ధరలు కలిగి ఉంటాయి. స్వగృహనిర్మాణం అనే సామాన్యుడి కల చెదిరిపోతుంది. శుభకార్యాల ఖర్చులు, పెళ్లిఖర్చులు ఎక్కువవుతాయి. చాలామంది

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

నిరాడంబరమైన వివాహానికే మొగ్గు చూపుతారు. అన్ని విషయాలలోనూ ధనమే ప్రధానపాత్ర వహిస్తుంది. చివరికి ఆత్మీయతలను, రక్త సంబంధాన్ని కూడా డబ్బులిచ్చి కొనుక్కోవలసి దౌర్భాగ్యపు పరిస్థితులు గోచరిస్తున్నాయి. కనివినీ ఎరుగనటువంటి రోజులు దాపురించాయనే భావన కలుగుతుంది. మానవీయ కోణాలు, ఆత్మీయత, అనురాగం, ప్రేమ, అనుబంధసంబంధాలు ఇవన్నీ కర్ణుని మరణా నంతరం సూర్యుని వలె అస్తమిస్తాయి.

**రసాధిపతి - చంద్రుడు :** వివాదాలు, తగాదాలు, హత్యలు, కిడ్నాప్‌లు, భూమిసంబంధమైన తగాదాలు ప్రజలలో విశృంఖలంగా చెలరేగుతాయి. పొలాల కోసం, స్థలాల కోసం తల్లిదండ్రులను, తోబుట్టువుల్ని చంపేవాళ్ళు కూడా ఉంటారని మరోసారి తెలుస్తుంది. దేశాలమధ్య సరిహద్దు వివాదాలు, సముద్రపు జలాల కొలతలలో తగాదాలు దేశానికి దేశానికి మధ్య ఆధిపత్యపోరు విశేషమైన మారణాయుధాల నిల్వలు, గ్రామాలలో హింసా వాతావరణం బలహీనులపై దౌర్జన్యాలు, బలహీనుల ఆస్తిపాస్తులు లాక్కోవడం, స్త్రీలమీద అత్యాచారాలు, దొంగసర్టిఫికెట్లు, దొంగనోట్లు ఇవన్నీ ఒకదానిని మించి ఒకటి ప్రజలను, దేశాలను వణికిస్తాయి. నియంతృత్వ నేతలకు గడ్డుకాలం. ప్రపంచంలోని సంపన్నమైనటువంటి దేశాలు కూడా ఆర్థికంగా గడ్డుస్థితిని అప్పుచేయాల్సిన పరిస్థితిని కలిగి ఉంటాయి. ఏదిఏమైనా ఒక మహత్తరమైన సంగ్రామానికి ఈ సంవత్సరం బీజం పడుతుంది. (తైవాన్ – చైనా)

**నీరసాధిపతి - శని :** పిచ్చివాళ్ళ చేతిలో ఆయుధాలు గర్జిస్తాయి. హంతకులు ఎక్కువవుతారు. స్త్రీలపై అత్యాచారాలు చేసేవారికి కఠినశిక్షలు పడతాయి. వాళ్ళు చట్టానికి దొరుకుతారు. అనేకరకాల డ్రగ్స్ విద్యార్థినీవిద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. ఈ డ్రగ్స్ విచారణ గురించి చేసేటువంటి కార్యక్రమాలు టీ.వీ. సీరియల్స్ లాంటివి. దీనికి శుభమని పడదు, అశుభమని పడదు. విచారణ కొనసాగుతూనే ఉంటుంది, అది ఎప్పటికీ ఓ కొలిక్కిరాదు. ఏది ఏమైనా ఈ మాదకద్రవ్యాల వల్ల యువత నిర్వీర్యమవుతుంది. మేధావులుగా రాణించి, దేశానికి ఎంతో సేవచేయవలసిన యువమేధావులు డ్రగ్స్ కారణంగా విచక్షణ కోల్పోయి జైలుపాలవుతారు. ఈ విధంగా దేశంలో యువశక్తి నిర్వీర్యమవుతుంది. ఎక్కడ చూసినా మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, స్పైనల్‌కార్డ్ నొప్పులు, కీళ్ళరోగాలు, ఊబకాయం ఇవన్నీ సర్వసాధారణమైన రోగాలుగా ఎంతోమందిని పట్టిపీడిస్తాయి. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించిన మనదేశానికి భరతఖండానికి విషాదమైన రోజులు, నిరుత్సాహమైన రోజులు ఆవరిస్తున్నాయని చెప్పడానికి ఎంతో బాధపడుతున్నాను. గ్రహగతులు ఈ విధంగా నడుస్తున్నాయని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, సేవాతత్వాన్ని కలిగి ఉండటం, దురభ్యాసాలకు దూరంగా ఉండటం ఇవన్నీ మీరు చేయగలిగితే ముక్కోటి దేవతలను పూజించినట్లే, అభివృద్ధి చెందిన భారతదేశపు వెలుగుజిలుగులలో మీరే చంద్రునిలాగా ప్రకాశిస్తారు.

శంభోమహాదేవ

# నవగ్రహ సంచార భాష్యాలు - 2022 - 23

## జరుగబోవు సంఘటనలు – సామాజిక విషయాలు

- శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రం వర్ధిల్లుతుంది.
- జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దయ ప్రజలకు లభిస్తుంది.
- యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి అనుగ్రహం అందరికీ లభిస్తుంది.
- ఇరాన్ – భారత్ సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశాలు గోచరిస్తున్నాయి.
- జమ్మూకాశ్మీర్‌లలో తాలిబాన్ల వల్ల నికృష్టమైన పరిస్థితులు ఏర్పడతాయి.
- అమెరికాతో స్నేహం వల్ల – కొన్ని దేశాలతో విరోధం (భారత్)
- పాకిస్థాన్ తాను చేయలేని పనులను, హింసాత్మక కార్యక్రమాలను తాలిబాన్లతో చేయిస్తుంది.
- కరోనా వల్ల రాజకీయాలు ప్రభావితం అవుతాయి.
- అట్టు (దోసె) తినకుండానే వాతపెడుతుంది.
- శత్రువుకు శత్రువు మిత్రుడు – ఇదే సిద్ధాంతం ప్రపంచ వ్యాపితంగా వర్ధిల్లుతుంది.
- బిచ్చగాళ్ళకు రూపాయి ప్లేట్లో వేస్తారు, తిరిగి మన మొహం మీదకే విసిరేస్తారు (90%).
- ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోన్‌కు చేదు అనుభవాలు. దేశగ్రహస్థితి బాగాలేదు.
- ఎన్నో దేశాల కొంపముంచుతాడు జో–బైడెన్. (అమెరికా అధ్యక్షుడు)
- సినీ అభిమానుల మధ్య తగాదాలు మధ్యలో రాజకీయ నాయకులు.
- బైక్స్ డ్రైవింగ్‌లో వేగం – దీనికి పెట్రోలు కాదు కారణం, డ్రగ్స్.
- బైక్స్ – డ్రగ్స్‌లు ఒకే నాణానికి ఇరువైపులు వంటివి.
- డ్రాగన్ కంట్రీకి గడ్డు రోజులు.
- ఈ సం॥రం పారిపోయే ఖైదీలు ఎక్కువ.
- బ్రిటన్ వాళ్ళు మన సంస్కృతిని నాశనం చేశారు.
- అనవసరమైన నవ్వు నాలుగు విధాలుగా చేటు.
- శ్రీలంక నమ్మకద్రోహం.
- అధికారిక ఉగ్రవాదులు తాలిబాన్లు.
- ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు పెరుగుతాయి.
- రాత్రిపూట లైట్లు ఆర్పకుండా ఆ భగవంతుడే కాపాడాలి. స్వామీ సైరన్ మోతలు అసలే వద్దు.
- స్త్రీలకు రక్షణ కాగితాల మీదనే.
- విమానాలు మాయం, గ్రహాంతర వాసులే దీనికి కారణం.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro